Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

అంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 39] AMARAVATI, MONDAY, 25th SEPTEMBER, 2023.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 25th September, 2023.

## L. A. Bill No. 39 of 2023

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH BHOODAN AND GRAMDAN ACT, 1965.**

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the Seventy - fourth Year of Republic of India as follows,-

Short Title extent and commencement.

1. (1) This Act may be called the Andhra Pradesh Bhoodan and Gramdan (Amendment) Act, 2023.

(2) It shall come into force on such date as the State Government may, by notification in the Andhra Pradesh Gazette appoint.

Amendment of Section 2.

Act 13 of 1965.

2. In the Andhra Pradesh Bhoodan and Gramdan Act, 1965 hereinafter referred to as the Principal Act, in Section 2,-

(i) in clause (j), sub-clause (4) shall be omitted.

(ii) clause (n) shall be omitted.

(iii) after clause (l), the following shall be inserted namely,-

"l(a). "State" means the State of Andhra Pradesh; "with areas mentioned in the Andhra Pradesh Reorganization Act, 2014.".

Amendment of Section 4. 3. In the Principal Act, in Section 4, for sub-section (1), the following shall be substituted, namely, -

"(1) The Board shall consist of a Chairman, Vice- Chairman and such number of other members as may be considered necessary, to be appointed by the Government by notification.".

Amendment of Section 9. 4. In the Principal Act, in Section 9, in sub-section (1), in clause (c), for the words "or within six months from the date of dissolution" the words "or within one year from the date of dissolution, the Government may extend the time for such period not exceeding three years" shall be substituted.

Amendment of Section 14. 5. In the Principal Act, in Section 14, in sub-section (1), after the words "community purpose" the words "or for house sites to weaker sections and poor persons" shall be inserted.

Amendment of Section 16. 6. In the Principal Act, in Section 16, in sub-section (4), after the words "Bhoodan Yagna or Gramdan", the words "on the recommendation of the District Collector" Shall be inserted.

Substitution of Section 24. 7. In the Principal Act, for Section 24, the following shall be substituted, namely,-

"24. The Tahsildar may on application made by any person or suo-motu, after giving an opportunity of making a representation, evict,-

(a) any allottee from the land/House site, if the individual fails to comply with the condition of allotment; or

(b) Amendment of new Sections 24A, 24B. any person, other than the allottee, who is in the possession of the house site/the building constructed on the House site/land.".

Amendment of new Sections 24A, 24B. 8. In the Principal Act, after Section 24, the following sections shall be inserted, namely, -

Appeal. "24A. Any person aggrieved by the orders of the Tahsildar U/s 24 of the Act, may prefer an appeal before the Board within 90 days from the date of order.

Use of non-agricultural land 24B. Whenever the agriculture land allotted under this Act comes within the limits of Urban Area or ceases to be agricultural land, the said land will vest with the Board and the Board may use such land for non- agricultural purpose, as deem fit.".

## STATEMENT OF OBJECTS AND REASONS

Under sub-section (1) of Section 4 of the Andhra Pradesh Bhoodan and Gramdan Act, 1965, the Board shall consist of Chairman, Vice-Chairman and nine other members to be appointed by the Government in consultation with Sri Acharya Vinobha Bhave or a person nominated by him.

As per the above the provision, the Committee members have to be appointed on the suggestion of Sri Achrya Vinobha Bhave or his nominee. It is more than 58 years since the enactment of the A.P. Bhoodan and Gramdan Act 1965 and after lapse of more than 41 years of death of Sri Achrya Vinobha Bhave, it is very difficult to find out the original nominee /nominees of Sri Acharya Vinobha Bhave. It is, therefore, proposed to amend the above Act suitably empowering the Government to appoint the Chairman, Vice- Chairman and other members of the Board.

Under Section 9(1 )of the Act, the Government is empowered to dissolve the Board, where it has failed to discharge its duties or perform its functions, or exceeded or abused its powers; or where it is unable to discharge its duties or perform its functions or when it is expedient so to do and in such cases, the Board has to be reconstituted immediately or within six months. It is proposed to empower the Government to reconstitute the Board within one year or within a maximum period of three years.

It is also proposed to empower the Board to grant land for house sites to weaker sections and poor people.

Under the existing provision, the Tahsildar is empowered to evict an allottee on an application made by the Gram Sabha, if he fails to cultivate the land within in two agricultural years. It is proposed to empower the Tahsildar to evict the allottee from the land or house site, either on an application or suo motu, if he fails to fulfil the conditions of allotment or if non-allottee is in possession of the house site or land. Any person aggrieved by the order of the Tahsildar, may prefer an appeal to the Board within ninety days. If the allotted agriculture land, subsequently comes under the urban area, the land shall vest in the Board for its use for non agricultural purposes.

The Bill seeks to give effect to the above dicisions.

**DHARMANA PRASADA RAO,**
*Minister for Revenue,*
*Registration & Stamps.*

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 3(1) of the Bill authorize the Government to issue notifications in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

All such notifications issued, which are intended to cover the matters mostly of procedural in nature are to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**DHARMANA PRASADA RAO,**
*Minister for Revenue,*
*Registration & Stamps.*

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Bhoodan and Gramdan (Amendment) Bill, 2023, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**DHARMANA PRASADA RAO,**
*Minister for Revenue,*
*Registration & Stamps.*

**Dr. P.P.K. RAMACHARYULU,**
Secretary General to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2023, సెప్టెంబరు నెల, 25వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2023లోని 39 వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ భూదాన్ మరియు గ్రామ్‌దాన్ చట్టము, 1965ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ భూదాన్ మరియు గ్రామ్‌దాన్ (సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది, ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. ఆంధ్రప్రదేశ్ భూదాన్ మరియు గ్రామ్‌దాన్ చట్టము, 1965 (ఇందు ఇటుపిమ్మట ప్రధాన చట్టముగా పేర్కొనబడు)లోని 2వ పరిచ్ఛేదములో,- 2వ పరిచ్ఛేదమునకు సవరణ. 1965లోని 13వ చట్టము.

(i) ఖండము (జె)లోని, ఉప-ఖండము (4)ను వదలివేయవలెను.

(ii) ఖండము (ఎన్)ను వదలివేయవలెను.

(iii) ఖండము (ఎల్) తరువాత, ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,-

"ఎల్(ఎ) "రాష్ట్రము" అనగా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టము, 2014లో పేర్కొన్న ప్రాంతాలతో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అని అర్థము.".

3. ప్రధాన చట్టపు, 4వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (1)కి బదులుగా, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,- 4వ పరిచ్ఛేదమునకు సవరణ.

"(1) బోర్డు, ప్రభుత్వముచే అధిసూచన ద్వారా నియమించబడు ఛైర్మన్, వైస్-ఛైర్మన్ మరియు అవసరమని భావించిన అట్టి సంఖ్యగల ఇతర సభ్యులతో కూడి ఉండవలెను.".

4. ప్రధాన చట్టపు, 9వ పరిచ్ఛేదములోని, ఉప-పరిచ్ఛేదము (1)లో గల ఖండము (సి)లో "లేదా రద్దు చేసిన తేదీ నుండి ఆరు మాసములలోపు" అను పదములకు బదులుగా "లేదా రద్దు చేసిన తేదీ నుండి ఒక సంవత్సరములోపు, ప్రభుత్వము గడువును మూడు సంవత్సరములకు మించని కాలావధికి పొడిగించవచ్చును" అను పదములను ఉంచవలెను. 9వ పరిచ్ఛేదమునకు సవరణ.

5. ప్రధాన చట్టపు, 14వ పరిచ్ఛేదములోని, ఉప-పరిచ్ఛేదము (1)లో "సామాజిక ప్రయోజనం" అను పదముల తరువాత, "లేదా బలహీన వర్గాలు మరియు పేదలకు ఇండ్ల స్థలాల కోసం" అను పదములను చొప్పించవలెను. 14వ పరిచ్ఛేదమునకు సవరణ.

6. ప్రధాన చట్టపు, 16వ పరిచ్ఛేదములోని, ఉప-పరిచ్ఛేదము (4)లో "భూదాన్ యజ్ఞ లేదా గ్రామ్‌దాన్" అను పదముల తరువాత, "జిల్లా కలెక్టరు సిఫారసుపై" అను పదములను చొప్పించవలెను. 16వ పరిచ్ఛేదమునకు సవరణ.

24వ పరిచ్ఛేదమును ఉంచుట.

7. ప్రధాన చట్టపు, 24వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"24. ఎవరేని వ్యక్తి దరఖాస్తు చేసుకున్న మీదట లేదా తహశీల్దార్ తనంత తానుగా, విజ్ఞాపన చేసుకొనుటకు ఒక అవకాశము ఇచ్చిన తరువాత, ఖాళీ చేయించును,-

(ఏ) భూమి/ఇంటి స్థలము కేటాయింపు పొందిన వ్యక్తి కేటాయింపు షరతును పాటించడంలో విఫలమైనప్పుడు; లేదా

(బి) కేటాయింపు పొందిన వ్యక్తి కాకుండా, ఇంటిస్థలమును/ఇంటిస్థలము/భూమిపై నిర్మించబడిన భవనమును కలిగియున్న ఎవరేని వ్యక్తి.".

24ఏ, 24బీ అను కొత్త పరిచ్ఛేదములను చొప్పించుట.

8. ప్రధాన చట్టపు, 24వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది కొత్త పరిచ్ఛేదములను చొప్పించవలెను, అవేవనగా,-

అపీలు.

"24ఏ. చట్టములోని 24వ పరిచ్ఛేదము క్రింద తహశీల్దార్ ఉత్తరువుల ద్వారా వ్యధితుడైన ఎవరేని వ్యక్తి, ఉత్తరువు తేదీ నుండి 90 రోజుల లోపల బోర్డు సమక్షమున అపీలు చేసుకొనవచ్చును.

వ్యవసాయేతర భూమి వినియోగము.

24బీ. ఈ చట్టము క్రింద పట్టణ ప్రాంత పరిధులలోనికి వచ్చు లేదా వ్యవసాయము చేయకుండా ఆగిపోయిన వ్యవసాయ భూమిని కేటాయించినప్పుడు, సదరు భూమి, బోర్డువద్ద నిహితమైయుండును మరియు బోర్డు, అట్టి భూమిని సముచితమని భావించిన వ్యవసాయేతర ప్రయోజనం కొరకు వినియోగించవచ్చును.".

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ భూదాన్ మరియు గ్రామ్‌దాన్ చట్టము, 1965 లోని 4వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (1) ప్రకారము శ్రీ ఆచార్య వినోభా భావే లేదా ఆయనచే నామ నిర్దేశము చేయబడిన వ్యక్తితో సంప్రదించిన మీదట ఛైర్మన్, వైస్-ఛైర్మన్ మరియు తొమ్మిది మంది ఇతర సభ్యులతో కూడి ఉండిన బోర్డును ప్రభుత్వము నియమించును.

పై నిబంధన ప్రకారం, శ్రీఆచార్య వినోభా భావే లేదా ఆయన నామనిర్దేశకుని సూచనపై కమిటీ సభ్యులు నియమించబడవలెను. ఆంధ్రప్రదేశ్ భూదాన్ మరియు గ్రామ్‌దాన్ చట్టము, 1965ను చేసి 58 సంవత్సరాలు గడచినది మరియు శ్రీ ఆచార్య వినోభా భావే మరణించి 41 సంవత్సరాలు గడిచిన మీదట శ్రీ ఆచార్య వినోభా భావే అసలైన నామనిర్దేశకుడు/నామనిర్దేశకులను గుర్తించడం చాలా కష్టసాధ్యముగా ఉన్నది. అందువలన, బోర్డు యొక్క ఛైర్మన్, వైస్-ఛైర్మన్ మరియు ఇతర సభ్యులను నియమించుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిస్తూ పై చట్టమును తగు రీతిగా సవరించాలని ప్రతిపాదించడమైనది.

బోర్డు తన విధులను నిర్వహించుటలో లేదా తన కృత్యములను పాటించుటలో విఫలమైనప్పుడు లేదా తన అధికారములను అతిక్రమించినప్పుడు లేదా దుర్వినియోగపరచినపుడు లేదా అది తన విధులను నిర్వహించలేనప్పుడు లేదా తన కృత్యములను పాటించలేక పోయినప్పుడు లేదా అట్టి సందర్భములలో ఆ విధంగా చేయుట యుక్తమైనపుడు, చట్టములోని 9(1) పరిచ్ఛేదము క్రింద బోర్డును రద్దు చేయుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చి, తక్షణమే లేదా ఆరు మాసముల లోపల బోర్డును పునర్ నిర్మాణము చేయవలసియున్నది. ఒక సంవత్సరములోపు లేదా మూడు సంవత్సరముల గరిష్ఠ కాలావధి లోపల బోర్డును పునర్ వ్యవస్థీకరించుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమీయవలెనని ప్రతిపాదించడమయింది.

బలహీనవర్గాలు మరియు పేదల ఇండ్ల స్థలాల కోసం భూమిని మంజూరు చేయుటకు బోర్డుకు ప్రాధికారమీయవలెనని కూడా ప్రతిపాదించడమైనది.

ప్రస్తుతమున్న నిబంధన ప్రకారం రెండు సాగు సంవత్సరముల లోపల భూమిని సాగు చేయడంలో అతడు విఫలమైనట్లయితే గ్రామ సభ దరఖాస్తు చేసిన మీదట కేటాయింపు పొందిన వారిని ఖాళీ చేయించుటకు తహశీల్దారుకు ప్రాధికార మీయబడినది. కేటాయింపు షరతులను నెరవేర్చడంలో అతడు విఫలమైనపుడు లేదా ఇంటి స్థలము లేదా భూమి కేటాయింపు పొందని వారి స్వాధీనములో ఉన్నప్పుడు, ఒక దరఖాస్తు ద్వారా గాని లేదా తనంతతానుగా గాని భూమి లేదా ఇంటి స్థలము నుండి స్వాధీనదారుని ఖాళీ చేయించడానికి తహశీల్దారుకు ప్రాధికార మీయవలెనని ప్రతిపాదించడమైనది. తహశీల్దారు ఉత్తరువు ద్వార వ్యధితుడైన ఎవరేని వ్యక్తి, తొంబై రోజుల లోపల బోర్డుకు అపీలు చేసుకొనవచ్చును. కేటాయించబడిన వ్యవసాయ భూమి, తదనంతరం పట్టణ ప్రాంత పరిధిలోకి వచ్చినప్పుడు. దానిని వ్యవసాయేతర ప్రయోజనముల కోసం వినియోగించుట కొరకు భూమి బోర్డు వద్ద నిహితమై ఉండవలెను.

పై నిర్ణయాలను అమలుచేయుటకు ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది.

ధర్మాన ప్రసాదరావు,
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 3(1)లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచనలు జారీచేయుటకు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నవి.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచనలు చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవి. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

ధర్మాన ప్రసాదరావు,
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

**<u>ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.</u>**

ఆంధ్రప్రదేశ్ భూదాన్ మరియు గ్రామ్‌దాన్ (సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

ధర్మాన ప్రసాదరావు,
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

డా. పి.పి.కె. రామాచార్యులు,
ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర శాసన మండలి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.